జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కొసం
ఖమ్మం
శుక్రవారం 31 జనవరి 2025



## పర్యాటక ప్రాంతాన్ని సందర్శించిన డాన్ బోస్కో విద్యార్థులు



వివరాలు లోపలి పేజీలో

# పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఖమ్మం టూరిజంకు బ్రాండింగ్ వచ్చేలా నూతన లోగో, ట్యాగ్ లైన్ తయారి
- జమలాపురం వద్ద అటవీ పార్క్, కాటేజి పనులు పూర్తి చేయాలి
- పాలేరు లేక్ వద్ద పర్యాటకులు పెరిగేలా చర్యలు చేపట్టాలి
- పర్యాటక ప్రదేశాల అభివృద్ధిపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్




జిల్లాలోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై సంబంధిత అధికారులతో, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి సమీక్షించారు. నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు లేక్, ఖమ్మం ఖిల్లా, పులిగుండాల ప్రాజెక్ట్, వెలుగుమట్ల అర్బన్ పార్క్ వంటి పలు పర్యాటక ప్రాంతాల అభివృద్ధి ప్రణాళికల గురించి, ఎకో టూరిజంపై సమీక్షలో సుదీర్ఘంగా చర్చించారు. జిల్లాలోని పలు పర్యాటక ప్రాంతాల వద్ద తలపెట్టిన అభివృద్ధి పనులు, ప్రస్తుత స్థితిగతులను వివరిస్తూ జిల్లా అటవీ అధికారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పర్యాటకంగా జిల్లా అభివృద్ధికి, ప్రత్యేకంగా ఖమ్మం జిల్లాలో ఎకో టూరిజం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ వద్ద 40 ఫీట్ల రోడ్డు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. పార్కింగ్ ఏరియా ఉండాలని, లోపల ఎటువంటి ప్లాస్టిక్ అనుమతించడానికి వీలులేదని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను ప్లాస్టిక్ ఫ్రీ చేయాలని, లోపల క్యాంటీన్ లో కూడా ప్లాస్టిక్ ఉండవద్దని అన్నారు. వెలుగు మట్ల అర్బన్ పార్క్ లో చిన్న పిల్లల ప్లే ఏరియా, బోటింగ్ ఏరియా అభివృద్ధికి చర్యలు చేపట్టాలని అన్నారు.

## నిర్దేశిత సమయంలోగా టిజి ఐపాస్ దరఖాస్తులను పరిష్కరించాలి




వివరాలు లోపలి పేజీలో

## ఘనంగా మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలు



వివరాలు లోపలి పేజీలో

## మా గోడు వినండి

**హైదరాబాద్ :** హైదరాబాద్ లోని గాంధీభవన్ లో నిర్వహించిన మంత్రులతో ముఖాముఖి కార్యక్రమానికి వచ్చిన మరుగుజ్జు దంపతులు ఇప్పుడు రాష్ట్రంలో హాట్ టాపిక్ గా మారారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిసిన ఈ జంట.. తమ బాధలను వెల్లబోసుకున్నారు. ఫుట్ పాత్ పై ప్లాస్టిక్ సామాన్లు అమ్ముకుని జీవనం సాగించే ఈ దంపతులు.. తమకు ఉండడానికి ఇల్లు లేదని, రేషన్ కార్డ్ కూడా లేదని వాపోయారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఎలాంటి ఫలితం లేదని వాపోయారు. ఇద్దరు పిల్లలతో వచ్చిన ఈ మరుగుజ్జు దంపతులు అనేక బాధలు పడుతూ నగరంలో కాలం వెల్లబోస్తున్నారు. ఇంటి అద్దె కట్టలేక నానా అవస్థలు పడుతున్నారు. సర్కారు ఆఫీసుల చుట్టూ తిరిగి, తిరిగి అలసిపోయిన ఈ మరుగుజ్జు దంపతులు.. ఇప్పుడు మంత్రులతో ముఖాముఖి తలుపు తట్టారు.మలక్ పేట నుంచి ఇద్దరు పిల్లలతో కలిసి వచ్చిన మరుగుజ్జు దంపతులు మంత్రులతో ముఖాముఖి కార్యక్రమానికి వచ్చి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిశారు. ఉండడానికి ఇల్లు లేదని, రేషన్ కార్డ్ లేదని ఆయనకు వినతి పత్రం అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఈ జంట.. ఫుట్ పాత్ పై ప్లాస్టిక్ సామాన్లు అమ్ముకుని జీవనం సాగిస్తున్నామని చెప్పారు. అంతకుముందు ప్రజాపాలనలోనూ రేషన్ కార్డ్, ఇల్లు కోసం దరఖాస్తు చేసుకున్నా.. తమకు మంజూరు కాలేదని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పట్నుంచి తాము ఆఫీసులు, ప్రజాప్రతినిధులు చుట్టూ తిరుగుతున్నామన్నారు. వారి ఇద్దరు పిల్లలు సైతం అనారోగ్యంతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యాపారంలో రోజూ కేవలం రూ.200 మాత్రమే వస్తాయని, నెలకు ఇంటి అద్దె రూ.8వేలు కడుతున్నామన్నారు. తమ పరిస్థితిని చూసి ప్రభుత్వమే తమకు సహాయమందించాలని, ఆదుకోవాలని కోరారు.ప్రజల సమస్యలతో పాటు పార్టీ కేడర్ ఇబ్బందులను నేరుగా తెలుసుకుని వాటిని అప్పటికప్పుడు పరిష్కారించాలనే ఉద్దేశంతో ప్రారంభించిన కార్యక్రమమే మంత్రులతో ముఖాముఖి. పీసీసీ చీఫ్ గా మహేశ్ కుమార్ గౌడ్ బాధ్యతలు స్వీకరించిన కేవలం వారం రోజుల్లోనే అంటే గతేడాది సెప్టెంబర్ చివరి వారంలో ఈ ప్రోగ్రామ్ ను ప్రారంభించారు. అందరికీ అందుబాటులో ఉండేలా వారంలో 2 సార్లు అంటే బుధ, శుక్రవారాల్లో గాంధీ భవన్ లో ఈ కార్యక్రమం నిర్వహించాలని పీసీసీ చీఫ్ నిర్ణయించారు. అలా ఒక్కో రోజు ఒక్కో మంత్రి పాల్గొనేలా ఏర్పాట్లు చేశారు. సీఎం కూడా నెలలో 2సార్లు హాజరు కావాలని కోరారు. అలా ఈ కార్యక్రమం 3 వారాల పాటు సజావుగా సాగింది. మొదట్లో దరఖాస్తులను నేరుగా మంత్రులే తీసుకుని అప్పటికప్పుడు పరిష్కరించగా, మరికొన్ని మాత్రం అధికారులకు సిఫార్సు చేసి ఆదేశాలు జారీ చేశారు. ఆ తర్వాత వారంలో 2 సార్లకు బదులు 15 రోజులకు 2 సార్లు నిర్వహించడం మొదలు పెట్టారు. ఇలా 3 నెలల పాటు సాగింది. ఈ కార్యక్రమాన్ని చివరిసారిగా డిసెంబర్ 5, 2024లో నిర్వహించగా.. ఇందులో ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖాముఖిలో పాల్గొన్నారు. అప్పట్నుంచి నెలన్నర తర్వాత మళ్లీ జనవరి 29న మంత్రులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించడం గమనార్హం.

## ఫోన్ ట్యాపింగ్ అందరూ బయిటకు వచ్చేశారే

**హైదరాబాద్ :** తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసు తీవ్ర కలకలం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ కేసులో పలువురు పోలీసు అధికారులు అరెస్టయ్యారు. ఈ కేసులో తాజాగా హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. నిందితులుగా ఉన్న సిటీ టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్, మూడో నిందితుడుగా ఉన్న భుజంగరావుకు బెయిల్ మంజూరు చేసింది. ఈ సందర్భంగా హైకోర్టు నిందితులు లక్ష రూపాయ లతో రెండు ష్యూరిటీలు సమర్పించాలని ఆదేశించింది. అదేవిధంగా పాస్‌పోర్టులు సమర్పించాలని సూచించింది. ట్యాపింగ్ కేసులో విచారణకు సహకరించాలని ఆదేశించింది హైకోర్టు ధర్మాసనం. తాజాగా రాధాకిషన్, భుజంగరావుకు బెయిల్ మంజూరు చేయడంతో ఈ కేసులో ఉన్న ప్రణీత్ రావు మత్రమే ప్రస్తుతం జైలులో ఉన్నారు. మిగతా నిందితులందరికీ బెయిలు మంజూరైంది. ఈ కేసులో సస్పెండైన అడిషనల్ ఎస్పీ తిరుపతన్నకు సుప్రీంకోర్టు ఈ నెల 28న బెయిల్ మంజూరు చేసింది. చంచల్‌గూడ జైలు నుంచి బయటకు వచ్చారు. ఈ కేసులో 4వ నిందితుడిగా ఉన్న తిరుపతన్నను గతేడాది మార్చి 23న సిట్ అరెస్ట్ చేసింది. దీంతో 10 నెలలపాటు జైలు జీవితం గడిపిన తిరుపతన్న బెయిల్పై విడుదలయ్యారు. ఆయనకు రెగ్యులర్ బెయిల్ లభించి విడుదల కావడం గమనార్హం. సుప్రీం ఆదేశాల మేరకు ఆయన లాయర్లు మంగళవారం నాంపల్లి కోర్టులో ష్యూరిటీస్ దాఖలు చేశారు. అనంతరం బెయిల్ ఆర్డర్‌ను చంచల్‌గూడ జైలు అధికారులకు అందించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో ప్రధా నిందితుడు మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావుకు మాత్రం బెయిల్ లభించలేదు. రెండో నిందితుడిగా ఉన్న ప్రణీత్‌రావు ప్రస్తుతం చంచల్గూడ జైలులోనే ఉన్నారు. ఆయన తరఫు లాయర్లు సమర్పించిన బెయిల్ పిటిషన్లను హైకోర్టు పలుమార్లు తిరస్కరించింది.ఈ కేసులో ప్రధాన నిందితుడు ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు, ఆరో నిందితుడిగా ఉన్న ఐ న్యూస్ మాజీ ఎండీ శ్రవణ్‌రావు అమెరికాలో అక్రమంగా నివాసం ఉంటున్నారు. ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావును ఇండియాకు రప్పించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖతో పాటు హైదరాబాద్‌లోని అమెరికన్ ఎంబసీ ద్వారా అమెరికా ప్రభుత్వాన్ని సంప్రదిస్తున్నారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో రెండో చార్జ్‌షీట్ దాఖలు చేసేందుకు సిట్ దర్యాప్తు చేయగా విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. 2023 నవంబర్ 15 నుంచి 30వ తేదీ మధ్య 450కి పైగా ఫోన్లను ట్యాప్ చేసినట్టు సిట్ సాంకేతిక ఆధారాలు సేకరించింది. ఇందులో త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి వినియోగించిన రెండు ఫోన్ నంబర్స్‌తో పాటు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రధాన అనుచరుల ఫోన్ నంబర్స్, మండలస్థాయి కాంగ్రెస్ లీడర్ల నంబర్లు కూడా ఉన్నట్టు గుర్తించారు. ఇద్దరు హైకోర్టు న్యాయమూర్తుల ఫోన్లను కూడా ట్యాప్ చేసినట్లు ఇటీవలే వెల్లడైంది. వీరిలో ఒక మహిళా న్యాయమూర్తి కూడా ఉన్నారు. ప్రభాకర్‌రావు నేతృత్వంలోని ముఠాలోని కీలక నిందితుడి సెల్‌ఫోన్‌ను ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ (ఎఫ్ఎస్ఎల్) విశ్లేషించగా ఈ విషయం వెలుగులోకి వచ్చింది. నిందితుల ఫోన్లలో ఇద్దరు న్యాయమూర్తుల ఫొటోలతో పాటు వారి పూర్తి ప్రొఫైల్స్ ఉన్నాయి. వారు ఎక్కడ జన్మించారు? ఎక్కడ చదువుకున్నారు? కుటుంబ సభ్యుల వివరాలు, ఉద్యోగ ప్రస్థానం వంటి విషయాలు కూడా అందులో ఉన్నాయి. వారి నంబర్ల కాల్ డిటైల్ రికార్డ్స్ (సీడీఆర్)తో పాటు ఇంటర్నెట్ ప్రోటోకాల్ డిటైల్ రికార్డ్స్ (ఐపీడీఆర్)ను కూడా నిందితుడు సేకరించినట్లు గుర్తించారు.

## మీద పడ్డ బండరాళ్లు...
## తల్లి, కూతురు దుర్మరణం

**మెదక్ :** సిద్దిపేట జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. బతకడానికి కూలిపనులకు పోతే.. బతుకే లేకుండా పోయింది. బండరాళ్లు మీద పడి తల్లీకూతురు ప్రాణాలు కోల్పోయారు. సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గోవర్ధనగిరిలో విషాదం జరిగింది. ఉపాధి హామీ పనులు చేస్తుండగా బండరాళ్లు మీద పడి ఇద్దరు మహిళా కూలీలు మృతి చెందారు. మరో ఐదుగురు గాయపడ్డారు. క్షతగాత్రులను హుటుహుటీన సమీప ఆసుపత్రికి తరలించారు.ఉపాధి హామీ పనులు చేస్తున్న సమయంలో ఒక్కసారిగా బండరాళ్లు మీద పడడంతో కందారపు సరోజన.. ఆమె కుమార్తె మమత అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్థానికులు గాయపడ్డవారిని ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించి సమాచారం అందుకున్న పోలీసులు సహాయకచర్యలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న మృతదేహాలను జేసీబీ సాయంతో వెలికి తీశారు. ఒకే కుటుంబానికి చెందిన తల్లీకూతుళ్ల మృతితో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

## వృద్ధులకు వైద్యం, ప్రయాణాలలో
## రాయితీలు కల్పించాలి

**హైదరాబాద్ :** సీనియర్ సిటిజన్లకు ప్రస్తుతం ఉన్న టికెట్ రాయితీని రైల్వే శాఖ రద్దుచేసింది. కేవలం కింది బెర్త్ మాత్రమే కేటాయిస్తోంది. జనరల్ టికెట్ మినహా స్లీపర్, ఆపై తరగతులకు కనీసం కొంత శాతాన్ని ఇవ్వడం సీనియర్ సిటిజన్లను గౌరవించడమే.కాని 60-70 ఏళ్ల వాళ్ల ప్రయాణాలు తక్కువ ఉంటాయి. 70 దాటితే అవి చాలా అరుదు. వయస్సు మీరిన వారి వల్ల ఉత్పాదక ఉండదనే ఆలోచన సరైనది కాదు. పెన్షనర్లు ప్రభుత్వ సర్వీసులో ఉన్నప్పుడు అన్ని పన్నులు ప్రభుత్వానికి చెల్లించారు. ఇప్పుడు ఆరోగ్య బీమా వంటి పన్నులు చెల్లిస్తున్నారు. ఈ స్థితిలో పెన్షన్ అన్ని అవసరాలకు సరిపోదు. ఈ పరిస్థితులను ప్రభుత్వం వాస్తవ దృష్టితో చూసి, తగిన రక్షణ కల్పించడం భావ్యం. వృద్ధులకు వీలైనంత వరకు వైద్యం, ప్రయాణాలలో ఏదో విధమైన రాయితీ అత్యవసరం.

## బి.సి.లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి

**ఫిబ్రవరి 6 న ఛలో ఢిల్లీ**

**పోస్టర్‌ను విడుదలచేసిన ఆర్.కృష్ణయ్య**

**హైదరాబాద్ :** బి.సి లకు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, బి.సి.లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, ాఃఅ జాతీయ సెమినార్లు జరపాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 6 మరియు 7న చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టినట్లు రాజ్యసభ జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, ఒరిస్సా రాష్ట్రాల నుండి పెద్ద యెత్తున పోల్గొంటారని తెలిపారు. ఈ ఛలో డిల్లీ కార్యక్రమానికి సంబందించిన వాల్ పోస్టర్ ను ఆర్. కృష్ణయ్య విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి సుగుణవతి, గుజ్జ కృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సెమినార్ లో వివిద పార్టీలకు చెందిన పార్లమెంట్ సభ్యులు పాల్గొంటారని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు బి సి లను ఓటు బ్యాంకు గా వాడుకుంటున్నారు. రాజ్యాధికారంలో వాట ఇవ్వకుండా 76 సం.లుగా అన్యా యం చేస్తూన్నారు. జెండాలు మోసుకుంటు, జిందాబాద్ ల నినాదాలు ఇస్తూ బిసిలను వాడుకుంటున్నారని దుయ్యబట్టారు.బిజెపి పార్టీ బీసీ వర్గానికి చెందిన నరేంద్ర మోడీని ప్రధానమంత్రిగా చేశారు. ఇటివల నలుగురు గవర్నర్లు బి.సి వర్గానికి చెందిన వారిని నియమించారు. జాతీయ బీసీ కమిషన్ కు రాజ్యాంగ బద్ధమైన హోదా ఇచ్చారు. కేంద్రం లో బి.సి రిజర్వేషన్లను వర్గీకరించడానికి కమిషన్ ను నియమించాలి. ఇంకా మిగిలింది బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించి బీసీలకు సామాజిక న్యాయం కల్పించామన్నారు. కేంద్రంలో బి.సి.లకు ప్రత్యక మంత్రిత్వ శాఖ పెట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.ఈ సందర్బంగా బి.సి సంక్షేమ సంఘం మహిళా విభాగం జాతీ య ప్రధాన కార్యదర్శి గా చెరుకుల సుగుణవతిని నియమించడం జరిగిందణి తెలిపారు. నీలా వెంకటేష్, ,సుదాకర్ ముదిరాజ్,మట్ట జయంతి,వేముల రామకృష్ణ,అనంతయ్య, రాజేందర్,మనికంట,నికిల్, బాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఖరిని ఎండగట్టితే..
## బీఆర్ఎస్ కార్పొరేటర్‌లను అరెస్టు చేస్తారా

**హైదరాబాద్ :** జీహెచ్ఎంసీ పాలకమండలి సమావేశంలో హైదరాబాద్ నగరాన్ని పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టినందుకు బీఆర్ఎస్ కార్పొరేటర్‌లను అరెస్టు చేయడం దుర్మార్గం అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత హైదరాబాద్ నగరానికి నిధులు ఇవ్వడం లేదని కోటి మంది నగర ప్రజల తరఫున ప్రశ్నిస్తే బయటకి గెంటేస్తారా? అని నిలదీశారు.గత సంవత్సరం పెట్టిన బడ్జెట్ నిధులను కనీసం కూడా ఖర్చు చేయకుండా.. మరోసారి అవే కాగితాలపైన అంకెలు మార్చి గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ మోసాన్ని అడ్డుకున్నందుకు మా ప్రజాప్రతినిధుల గొంతు నొక్కుతారా? అని రేవంత్ సర్కార్‌ను కేటీఆర్ ప్రశ్నించారు. పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ సరఫరా వంటి కనీస ప్రజావసరాలను కూడా సరిగ్గా నిర్వహించలేని జీహెచ్ఎంసీ అసమర్ధ తీరును ప్రశ్నిస్తే కూడా ఈ ప్రభుత్వం జీర్ణించుకోవడం లేదు. హైదరాబాద్ నగర ప్రజల సమగ్ర అభివృద్ధి కోసం గత ప్రభుత్వం ప్రారంభించిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నానని కేటీఆర్ పేర్కొన్నారు.

## వరంగల్‌లో ఉగ్రవాది కలకలంలో అప్ డేట్

**వరంగల్ :** చెన్నైలో పట్టుబడిన జమాత్-ఉల్ ముస్లీమీన్- ఆల్ ఇండియా ప్రెసిడెంట్ జక్రియాను ఇండియన్ ఇమిగ్రేషన్ అధికారులు విచారించి వదిలేసారు. పాకిస్తాన్ దేశం కరాచీలో జమాత్ సంస్థ నడుస్తోంది. 15 మంది సభ్యులతో జమాత్ కోసం శ్రీలంకలో ఏర్పాటు చేసుకున్న సమావేశంలో పాల్గొని వస్తుండగా ఈ నెల 25న చెన్నై ఏయిర్ పోర్టులో జక్రియా టీం పట్టుపడిని విషయం తెలిసిందే. వారి వద్ద బైత్ ఫామ్ అనే ఒప్పంద పత్రం లభ్యం కావడంతో అనుమానం వచ్చి అందరిని అదుపులోకి తీసుకున్న అధికారులు.

# గాంధీ చిత్రపటానికి నివాళులర్పించిన నాయకులు



**కారేపల్లి, జనవరి 30, ప్రజా జ్యోతి:**

సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్ ఆధ్వర్యంలో గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీ సూచించిన అహింసా వాదాన్ని, శాంతి మార్గాన్ని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాటి నర్సయ్య, మాజీ ఎంపిటిసి గడ్డం వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ భద్రూ నాయక్, బండారు నాగేశ్వరరావు, సట్టు వీరభద్రం, చాంద్ బాషా, గమిడి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# మధిర శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణమండపం ఆవరణలో గాంధీ వర్ధంతి కి నివాళులు



**మధిర ఆర్సి ప్రజా జ్యోతి**

గురువారం గాంధీ వర్ధంతి సందర్భంగా మధిర శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణమండపం ఆవరణలో అధ్యక్షులు కురువెళ్ళ వెంకట పురుషోత్తమరావు (కృష్ణ) ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళ్యాణ మండపం ప్రధాన కార్యదర్శి నాళ్ళ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు గొండేల ముత్తయ్య, కుంచం కృష్ణారావు, వేములపల్లి మల్లికార్జునరావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చారుగుండ్ల నరసింహమూర్తి, మాజీ మండలాధ్యక్షులు పల్లబోతు ప్రసాద రావు, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం చైర్మన్ కపిలవాయి జగన్మోహన్రావు, వాసవి క్లబ్ గ్రేటర్ అధ్యక్షులు కోనా శ్రీనివాసరావు, కార్యదర్శి కేతేపల్లి సురేష్, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు పల్లపోతు వెంకటేశ్వరరావు, యూత్ వాసవి క్లబ్ అధ్యక్షులు వేములపల్లి శ్రీనివాసరావు, వనితా వాసవి క్లబ్ అధ్యక్షులు సముద్రాల కళ్యాణి, కోశాధికారి పల్లపోతు సుభద్ర కుమారి తదితరులు పాల్గొన్నారు.

# భారత స్వాతంత్ర అమరవీరులకు నివాళ్ళు



**మధిర ఆర్సి ప్రజా జ్యోతి**

భారతదేశ స్వేచ్ఛ కోసం పోరాటంలో తమ జీవితాలను త్యాగం చేసిన అమరవీరుల జ్ఞాపకార్థం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 30న అమరవీరుల రోజు గా ప్రకటించడం జరిగింది, ఈ సందర్భముగా ఈ రోజు మధిర మున్సిపల్ కార్యాలయం నందు మధిర మున్సిపల్ కమిషనర్ ఏ.సంపత్ కుమార్ ఆధ్వర్యములో మున్సిపల్ సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది.

# పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు



**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-ఖమ్మం టూరిజంకు బ్రాండింగ్ వచ్చేలా నూతన లోగో, ట్యాగ్ లైన్ తయారి**
**-జమలాపురం వద్ద అటవీ పార్క్, కాటేజి పనులు పూర్తి చేయాలి**
**-పాలేరు లేక్ వద్ద పర్యాటకులు పెరిగేలా చర్యలు చేపట్టాలి**
**-పర్యాటక ప్రదేశాల అభివృద్ధిపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

జిల్లాలోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై సంబంధిత అధికారులతో, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి సమీక్షించారు. నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు లేక్, ఖమ్మం ఖిల్లా, పులిగుండాల ప్రాజెక్ట్, వెలుగుమట్ల అర్బన్ పార్క్ వంటి పలు పర్యాటక ప్రాంతాల అభివృద్ధి ప్రణాళికల గురించి, ఎకో టూరిజంపై సమీక్షలో సుదీర్ఘంగా చర్చించారు. జిల్లాలోని పలు పర్యాటక ప్రాంతాల వద్ద తలపెట్టిన అభివృద్ధి పనులు, ప్రస్తుత స్థితిగతులను వివరిస్తూ జిల్లా అటవీ అధికారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పర్యాటకంగా జిల్లా అభివృద్ధికి, ప్రత్యేకంగా ఖమ్మం జిల్లాలో ఎకో టూరిజం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ వద్ద 40 ఫీట్ల రోడ్డు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. పార్కింగ్ ఏరియా ఉండాలని, లోపల ఎటువంటి ప్లాస్టిక్ అనుమతించడానికి వీలులేదని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను ప్లాస్టిక్ ఫ్రీ చేయాలని, లోపల క్యాంటీన్ లో కూడా ప్లాస్టిక్ ఉండవద్దని అన్నారు. వెలుగు మట్ల అర్బన్ పార్క్ లో చిన్న పిల్లల ప్లే ఏరియా, బోటింగ్ ఏరియా అభివృద్ధికి చర్యలు చేపట్టాలని అన్నారు. పార్క్ లోపల రోడ్డు నిర్మాణం చేయాలని అన్నారు. పులిగొండలో క్యాంప్ సైట్ క్రియేట్ చేసుకునే విధంగా పనులు పూర్తి చేసి ఏకో టూరిజం ట్రిప్ నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్, పులిగొండ పర్యాటక ప్రాంతాల వద్ద సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని, వీటికి వచ్చే మార్గాలను వివరిస్తూ కూడా బోర్డులు ఏర్పాటు చేయాలని, విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ఖమ్మం జిల్లా పర్యాటక ప్రాంతాలు, ఎకో టూరిజం కు బ్రాండింగ్ వచ్చేలా నూతన లోగో, ట్యాగ్ లైన్ తయారు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జమలాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద అటవీ పార్క్, కాటేజీ అభివృద్ధి పనులు డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. పాలేరు లేక్ వద్ద పిక్నిక్ స్పాట్ అభివృద్ధి చేయాలని, ఇక్కడ ప్రజలు అధికంగా వచ్చేలా జాతీయ రహదారి దగ్గర ప్రచార హోర్డింగులు ఏర్పాటు కావాలని అన్నారు. పాలేరు లేక్ వద్ద బోటింగ్, క్యాంటీన్, పిక్నిక్ స్పాట్, పిల్లలు ఆడుకునేందుకు ప్లే ఏరియా, బర్డ్ వాచింగ్ సౌకర్యం సిద్ధం చేయాలని, దీని నిర్వహణకు పటిష్ట ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు.ప్రతి పర్యాటక ప్రాంతం వద్ద టాయిలెట్స్ శుభ్రంగా మెయింటేన్ చేయాలని అన్నారు. పురావస్తు శాఖ పరిధిలో ప్రదేశాలు శుభ్రంగా ఉంచుకోవాలని, అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలని, సెల్ఫీ పాయింట్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఖమ్మం ఖిల్లా వద్ద రోప్ వే నిర్మాణ పనులకు ప్రజలతో చర్చించి, చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రోప్ వే కు 500 కిలోమీటర్ల దూరంలో పార్కింగ్ ఏరియాను గుర్తించాలని అన్నారు. ఖమ్మం ఖిల్లా వద్ద పురావస్తు శాఖ సమన్వయంతో ముందుగా అవసరమైన మరమత్తులు చేపట్టి పర్యాటకులను ఆకర్షించాలని, స్కూల్ విద్యార్థులు, జర్నలిస్టులు, జిల్లా అధికారులతో ఖిల్లాకు హిస్టరీ వాక్ ప్లాన్ చేసుకోవాలని, జాఫర్ బావి వద్ద మార్చి నెలలో సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించేలా ప్లాన్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ విక్రమ్ సింగ్, డిఆర్డీవో సన్యాసయ్య, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, టూరిజం జిల్లా అధికారి సుమన్ చక్రవర్తి, ఇరిగేషన్, దేవాదాయ, అటవీ, రెవిన్యూ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశిత సమయంలోగా టిజి ఐపాస్ దరఖాస్తులను పరిష్కరించాలి

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ**
**-టీ-ప్రైడ్ ద్వారా 10 యూనిట్ల ఏర్పాటుకు 33 లక్షల 39 వేల పెట్టుబడి సబ్సిడీ**
**-జిల్లా పరిశ్రమల ప్రమోషన్ కమిటీ జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించిన అదనపు కలెక్టర్**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

జిల్లాలో పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి కల్పించేందుకు టిజి-ఐపాస్ క్రింద వచ్చిన దరఖాస్తులపై నిర్దేశిత సమయంలో నిర్ణయం తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించి పరిశ్రమల స్థాపన, టిజి ఐపాస్, టి - ప్రైడ్ పై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పరిశ్రమల అనుమతుల దరఖాస్తులను నిర్దేశిత సమయంలోగా పరిష్కరించాలని అన్నారు. జిల్లాలో టీజి ఐపాస్ విధానం అమలవుతున్న తీరును అదనపు కలెక్టర్ ఆరా తీశారు. జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపనకు సంబంధించి వచ్చిన 22 ప్రతిపాదనలలో 15 ప్రతిపాదనలకు వివిధ శాఖల వారు జారీ చేసిన అనుమతులను, తిరస్కరించిన 3 ప్రతిపాదనలను అదనపు కలెక్టర్ సమీక్షించారు. పెండింగ్ లో ఉన్న 4 ప్రతిపాదనలు సైతం తక్షణమే సమీక్షించి నిర్ణయం తీసుకోవాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో టీ - ప్రైడ్ పథకం క్రింద నూతనంగా ఏర్పాటు చేసిన 10 ఎస్సీ, ఎస్టీ యూనిట్లకు 33 లక్షల 39 వేల 282 రూపాయల పెట్టుబడి సబ్సిడీని మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జి.ఎం. పరిశ్రమల శాఖ టి. సీతారాం, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస రెడ్డి, జిల్లా హార్టికల్చర్ అధికారి మధుసూదన్, నాబార్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్, రైస్ మిల్లుల అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12 లోపు నీటి వనరుల ఆక్రమణలు గుర్తించి నివేదిక అందించాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణపై ప్రత్యేక దృష్టి సారించాలి**
**-నీటి వనరుల ఆక్రమణ, భూసేకరణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**




ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఫిబ్రవరి 12 లోపు నీటి వనరుల ఆక్రమణలు గుర్తించి నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నీటి వనరుల ఆక్రమణ, భూసేకరణపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి ప్రతి 45 మీటర్లకు ఒక విభాగంగా పరిగణించి వాల్ నిర్మించడానికి ఒక బే యూనిట్ అంటారని, మొత్తం 17 కిలో మీటర్ల స్ట్రెచ్ లో 345 పైగా బే యూనిట్ లుగా నిర్మించాల్సి ఉంటుందని, వీటిలో 8.5 కిలో మీటర్ వరకు ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని, మిగిలిన పట్టా భూమి సేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి ముందు అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములలో పనులు జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. వాల్ నిర్మాణానికి అవసరమైన పట్టా భూముల సేకరణకు పట్టాదారు వారీగా మ్యాపింగ్ చేసి వివరాలు అందించాలని కలెక్టర్ తెలిపారు. పట్టాదారులతో ఎప్పటికప్పుడు చర్చలు జరుపుతూ భూ సేకరణ వేగవంతంగా జరిగేలా చూడాలని, రాబోయే 15 రోజులలో ఈ ప్రక్రియ పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులకు కలెక్టర్ సూచించారు. భూమి అప్పగించే కొద్ది భూ సార పరీక్షలు చేసి వాల్ నిర్మాణ పనులు చేపట్టాలని, అవసరమైతే అదనపు బృందాలను రంగంలోకి దింపి పనులు యుద్ధ ప్రాతిపదికన చేసి జూలై వరకు రెటైనింగ్ వాల్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని నీటి వనరుల వద్ద ఆక్రమణకు గురైన భూముల వివరాలను రెవెన్యూ మ్యాప్, నీటిపారుదల మ్యాప్, టౌన్ ప్లానింగ్ రికార్డులను పరిశీలించి సమన్వయంతో గుర్తించి ఫిబ్రవరి 12 లోపు వివరాలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఇర్రిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర్లు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, ఇరిగేషన్, రెవిన్యూ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ కార్యాలయంలో మహాత్మా గాంధీ 77వ వర్ధంతి



మధిర ఆర్సి ప్రజా జ్యోతి

మధిర విద్యుత్ శాఖ సబ్ డివిజన్ కార్యాలయంలో ఏడిఈ ఎం. అనురాధ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి రెండు నిమిషముల మౌనం పాటించి, మహాత్మునికి ఘనమైన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మధిర పట్టణ ఏ ఈ ఎస్. అనిల్ కుమార్, రూరల్ ఏఈ ఎస్. మైథిలి, ఈఆర్వో ఏఏఓ కే. రాజేశ్వరి లతోపాటు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొని జాతిపితకు ఘనమైన నివాళి అర్పించారు.

## ఎస్.ఆర్& బి.జి.ఎన్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల స్వయం ప్రతిపత్తి ఖమ్మం

**- 'డీట్' ఉద్యోగ సమాచార పోస్టర్ ఆవిష్కరణ "**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఇండస్ట్రీ ఆఫ్ కామర్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో తెలంగాణ నిరుద్యోగుల కోసం ప్రారంభించిన "డిజిటల్ ఎంప్లాయ్ మెంట్, ఎక్స్ చేంజ్ఆఫ్ తెలంగాణ" డీట్ ఉద్యోగ సమాచార పోస్టర్ ను ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకీరుల్లా గురువారం కళాశాల లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల కోసం డిజిటల్ ప్లాట్ ఫాం ద్వారా యాప్ ని ప్రారంభించినదని తెలిపారు.ఇప్పటి వరకు తమ కళాశాలలో చదువుతున్న డిగ్రీ తృతీయ, వివిధ విభాగాల పీజీ ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు 920 మంది డీట్ యాప్ లో తమ అర్హతలను నమోదు చేసుకున్నారని వెల్లడించారు.ఇతర విద్యార్థులు నమోదు కాని చేసుకునే అవకాశమున్నదని తెలిపారు.కార్యక్రమంలో ఐ.క్యూ,ఏ.సి కోఆర్డినేటర్ డా.సునంద, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా.రమాసత్యవతి, వైస్ ప్రిన్సిపాల్స్ ఏ.ఎల్.ఎన్.శాస్త్రి,డా.బానోత్ రెడ్డి, ప్లేస్ మెంట్ సెల్ కోఆర్డినేటర్ డా.సుధాకర్, మెంటార్ వేలాద్రి అధ్యాపకులు డా.ఓంకార్,డా.శ్రీనివాస్. పాల్గొన్నారు.





## సిపిఐ మరియు బిఆర్ఎస్ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక

**-పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన డిసిసి అధ్యక్షులు**



ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మహ్మద్ జావేద్ సమక్షంలో, కొత్తా సీతారాములు,వడ్డేబోయిన నరసింహరావు, దొడ్డా అశోక్,పాలకుర్తి నాగేశ్వరరావు ల ఆధ్వర్యంలో సిపిఐ మరియు బిఆర్ఎస్ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన 19 వ డివిజన్ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ మరియు వారి సహచర నాయకులు. ఈ సందర్భంగా పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మహ్మద్ జావేద్ లు మాట్లాడుతూ...కాంగ్రెస్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో భారీగా చేరుతున్నారని అన్నారు. ఆర్థికంగా అప్పుల్లో ఉన్న కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో రాజీ పడటం లేదని అన్నారు. చామకూరి వెంకటనారాయణ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రజరంజక కార్యక్రమలకు ఆకర్షించి పార్టీలో చేరినట్లు తెలిపారు. కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ తో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు సజ్జా దుర్గా, సజ్జా శ్యామ్, సజ్జా గణేష్, శీలం అజయ్ కుమార్, రాములు, రాజగోపాల్, లక్కీ, సాయి, సజ్జా వెంకట్,శివారెడ్డి,కే వెంకన్న,టీ వెంకన్న,కే కొండలరావు, శీలం తిరుపతిరావు,మంగపతి, చంటి, నాని,రాకేష్, కంటసాయి, జంపన్న, ఉదయ్, రంగారావు, సహదేవరవు, వెంకట్, గోపాలకృష్ణ, సింహాద్రి, పాషా, శ్యామ్, ఉప్పి, భూలకక్ష్మి, పార్వతి సునీత తదితరులు చేరినారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు దొబ్బల సౌజన్య, జిల్లా ఓబీసీ సెల్ అద్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అద్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, జిల్లా మైనారిటీ అద్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,మద్దినేని రమేష్,19 వ డివిజన్ కాంగ్రెస్ అద్యక్షులు షేక్ పాషా, డివిజన్ ఇన్చార్జి మునగాల బాలు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొమ్మినేని శివరామ్ గారు తదితర నాయకులు పాల్గొన్నారు.

## పర్యాటక ప్రాంతాన్ని సందర్శించిన డాన్ బోస్కో విద్యార్థులు





తల్లాడ, జనవరి 30 (ప్రజా జ్యోతి న్యూస్):

తల్లాడ మండలంలోని అంబేద్కర్ నగర్ సమీపంలో ఉన్న డాన్ బోస్కో పాఠశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్ ఫాదర్ ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలోగురువారం విజ్ఞాన యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వైరా రిజర్వాయర్, మిషన్ భగీరథ మంచినీటి పథకం, మత్స్య విత్తన కేంద్రం, కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించారు. పాఠశాలలోని 7, 8 తరగతుల విద్యార్థులు పలు విషయాలపై.. సిస్టర్ కిరణ్, మిస్ అమల విద్యార్థులకు వివరించారు. రిజర్వాయర్ నిర్మించి వందేళ్లు పూర్తయిన సందర్భంగా చారిత్రక విషయాలను తెలుసుకున్నారు. విత్తన కేంద్రంలో కార్యాల ఇంచార్జ్ బెనర్జీ, చేప పిల్లల ఉత్పత్తి, చేప పిల్లల ఆవశ్యకతపై వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రిజర్వాయర్ పర్యటక ప్రాంతం, శ్రీ విజ్ఞాన కేంద్రం ప్రాంతాల్లో సందడిగా గడిపారు.

# సీడీసీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డికి దయాకర్ రెడ్డి సత్కారం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

కేన్ డెవలప్మెంట్ కౌన్సిల్ చైర్మన్ గా నియమితులైన యరబోలు సూర్యనారాయణ రెడ్డిని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కారించారు. నూతన కౌన్సిల్ బాధ్యులు దయాకర్ రెడ్డిని ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సూర్యనారాయణతో పాటు కౌన్సిల్ సభ్యులను ఉద్దేశించి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... మంత్రి పొంగులేటి సూచనల మేరకు చక్కెర కార్మాగార అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

# చిన్నారులకు స్మార్ట్ స్కాలర్ నూతన పథకం

**-తల్లాడ ఎస్ బీఐ మేనేజర్ ఫణీకుమార్..**





**తల్లాడ, జనవరి, 30( ప్రజా జ్యోతి న్యూస్ ):**

చిన్నారుల బంగారు భవిష్యత్ కోసం ఎస్బిఐ స్మార్ట్ స్కాలర్ నూతన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తల్లాడ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ ఫణికుమార్ సూచించారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎస్బిఐ తల్లాడ శాఖ ఆధ్వర్యంలో స్థానిక బాలభారతి విద్యార్థులచే గురువారం తల్లాడలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందే క్రమములో కవాతు నిర్వహించినట్లు తెలిపారు. చిన్నారుల పథకాలతో పాటు సురక్ష బీమా యోజన, జీవనజ్యోతి తదితర పథకాలు ఉన్నాయని తెలిపారు. చిన్నారులకు మంచి అవకాశాలు ఉన్నాయని, వాటిని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.

# జీళ్ళచెరువులో ఘనంగా మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలు

**పాలేరు జనవరి 30 ప్రజా జ్యోతి**





కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో భారత జాతీపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని బస్టాండ్ సెంటర్లో ఉన్న విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన పోరాటం మరువలేనిదని, మనిషి తలుసుకుంటే చేయలేనిదంటూ ఏది లేదని, మహాత్ముడు అదే చేసి చూపించారని కొనియాడారు. ఆయన బాటలో పయనిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, ఇంటూరి పుల్లయ్య, మాజీ ఎంపీటీసీ కాసాని వెంకన్న, సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపగాని వీరబాబు, ఐతగాని వెంకన్న, ఐతగాని సత్యనారాయణ, అంబాల రామనాధం, అంబాల నాగేశ్వరరావు, మండవ ఉపేందర్, గ్రామస్థులు అంబాల సత్యనారాయణ, గోపి నాగేశ్వరరావు, గోపి వెంకన్న, ముద్రబోయిన వెంకటనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# జీవితాంతం కమ్యూనిస్టుగా కుంజా వెంకన్న

**కారేపల్లి జనవరి 30, ప్రజా జ్యోతి**



సింగరేణి మండల పరిధిలోని ఎర్రబోడు గ్రామపంచాయతీకి చెందిన ప్రజానాట్యమండలి కళాకారుడుగా ఎర్రబోడు శాఖ సభ్యుడిగా జీవితాంతం ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కళాకారుడిగా కమ్యూనిస్టు పార్టీ సభ్యుడిగా పనిచేసిన కుంజా వెంకన్న ధన్యజీవి అని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దుగ్గీ కృష్ణ కొనియాడారు. ప్రజానాట్యమండలి కళాకారులు పార్టీ ఎర్ర బోడు శాఖ సభ్యుడు కొంజా వెంకన్న కుంజా వెంకన్న సంస్మరణ సభ ఎర్రవోడు పార్టీ శాఖ కార్యదర్శి కురసం శ్రీను అధ్యక్షతన గురువారం జరిగింది. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కమ్యూనిస్టులు అంటే ప్రజల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం తమకున్న శక్తిని యుక్తిని ప్రాణాలను సమాజం కోసమే ధారపోస్తారని అటువంటి పార్టీలో కడవరకు పనిచేశారని అనారోగ్య ఆర్థిక సమస్యలు కూడా లెక్క చేయకుండా కడవరకు ఎర్రజెండా మోయడం అంత సులభం కాదని పాలకవర్గాల నిర్బంధాలను సైతం లెక్కచేయకుండా పోడు సమస్యలపై పోరాడారని ప్రజా కళాకారుడిగా పార్టీ అభివృద్ధి కోసం నిత్యం పనిచేశారని వారు పేర్కొన్నారు. నూతన కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారు అన్నారు. ఈ సంస్మరణ సభలో సిపిఎం మండల కార్యదర్శి కే నరేంద్ర, పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, మండల కమిటీ సభ్యులు పండగ కొండయ్య, యనమనగండ్ల రవి, వల్లభనేని మురళి,రేగళ్ల మంగయ్య పార్టీ సీనియర్ నాయకులు కరపడి సీతారాములు, మన్యం బ్రహ్మయ్య, పూజట్ల గోవిందరావు, దమ్మాలపాడు ప్రభాకర్, మాజీ సర్పంచ్ కురసం సత్యనారాయణ, కుందనపల్లి పవన్,సురభి నరేష్, అయినాల వెంకటేశ్వర్లు, వెంకన్న కుటుంబ సభ్యులు కుంజా సర్వీస్ రామకృష్ణ శైలజ తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచి మండల వ్యాప్తంగా మహాత్మా గాంధీ 77వ వర్ధంతి వేడుకలు

- ప్రతి భారతీయుని గుండెల్లో గాంధీ స్థానం పదిలం
- బాపూజీ బాటలో పయనిద్దాం
- వాసవి క్లబ్ మండలాధ్యక్షుడు నకిరకంటి జనార్ధన్

**పాలేరు జనవరి 30 ప్రజా జ్యోతి**

జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని గురువారం వాసవి క్లబ్, ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గం లోని కూసుమంచి మండల కేంద్రంలోజిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ ఆవరణలో గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వాసవి క్లబ్ మండలాధ్యక్షుడు నకిరికంటి జనార్ధన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ చేసిన సేవలను కొనియాడారు. సత్యాగ్రహమే ఆయుధంగా తెల్ల దొరలతో అలుపెరగని పోరాటం చేసి భారతదేశానికి స్వాతంత్ర్యం సంపాదించి పెట్టిన మహాత్మా గాంధీజీని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో పయనించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు నకిరకంటి జనార్ధన్, బోనగిరి రాజేంద్రప్రసాద్,రీజియన్ సెక్రటరీ ఓరుగంటి జనార్ధన్, కోశాధికారి బొరిశెట్టి పూర్ణచంద్రరావు, కార్యదర్శి గుడిపాటి రామ్మూర్తి, జిల్లా ఆఫీసర్ అర్వపల్లి రామకృష్ణ, ఓలేటి కోటేశ్వరరావు, తప్పి వెంకటేశ్వర్లు, దేవరశెట్టి వెంకటేశ్వర్లు, గుడిపాటి నాగేశ్వరరావు, దేవరశెట్టి నరసింహారావు, వాసవి క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ సమస్యలకు టోల్ ఫ్రీ నెంబర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ప్రతి విద్యుత్ సమస్య పరిష్కారానికి 1912 టోల్ ఫ్రీ నంబర్. 1912 నంబర్ కు విస్తృతంగా ప్రచారం. (24/7 )24 గంటలు వినియోగదారులకు అందుబాటులో ప్రతి ట్రాన్స్ఫార్మర్ల పై ముద్రణ విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన సేవలు అందించడం లో భాగంగా ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన 1912 టోల్ ఫ్రీనంబర్ కు సంప్రదించాలని సురేందర్, సర్కిల్ ఖమ్మం సూపెరింటెండింగ్ ఇంజనీర్ స్పష్టం చేసారు . 1912 నంబర్ (24/7) వినియోగదారులకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తారని వ్యక్తం చేశారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి 1912 టోల్ ఫ్రీ నంబర్ నిలుస్తుందని అన్నారు . విద్యుత్ సరఫరాలో తలెత్తే ఇబ్బందులు అనగా : ట్రాన్స్ఫార్మర్ల ఫేయిల్యూర్లు, ఫ్యూజ్ ఆఫ్ కాల్స్ , లోవోల్టేజి , బ్రేక్ డౌన్స్, , ప్రమాదభరింతగా ఉన్న స్థంబాలు , వైర్లు తదితరవి .విద్యుత్ బిల్లుల సమస్యలు అనగా : పేరు మార్పు , బిల్లులలో తేడాలు, బిల్లులో ఏమైనా హెచ్చుతగ్గులు ఉన్న ,విద్యుత్ మీటర్లలో సమస్యలు, అనగా, ఆగిపోయిన మీటర్లు, పోయిన మీటర్లు, విద్యుత్ సర్వీసుల సమస్యలు అనగా, నూతన సర్వీసు మంజూరు మరియు సర్వీస్ క్యాన్సలేషన్ అన్ని రకాల విద్యుత్ సేవలో ఉన్నటువంటి సమస్యలు. మొదలగు అన్ని రకాల విద్యుత్ సమస్యల కొరకు టోల్ ఫ్రీ నంబర్ 1912 సంప్రదించి సేవలు పొందగలరని కోరారు . వినియోగదారుల ఫిర్యాదులు సత్వర



పరిష్కారం కావడానికి టోల్ ఫ్రీ నంబర్లు ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు . వినియోగదారుల అభిప్రాయం కూడా తీసుకోబడుతుందని అన్నారు . ప్రతి ఒక్క వినియోగదారుడు గుర్తుపెట్టుకునేలా టోల్ ఫ్రీ నంబర్ 1912 ను విస్తృతంగా ప్రచారం చేపడుతున్నామని చెప్పారు . అలాగే రైతులకు అవగాహన కల్పించడం కొరకు ఈ నంబర్ ను ప్రతి ట్రాన్స్ఫార్మర్ల పై ముద్రించామని తెలిపారు . – సాంకేతికతను జోడించి సత్వర ఫిర్యాదుల పరిష్కారం చేస్తున్నామని చెప్పారు . కార్పొరేట్ కార్యాలయంలో 1912 కు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశామని , నిరంతరం ఉన్నత అధికారుల పర్యవేక్షణ జరుగుతుందని , 1912 కు వచ్చిన ఫిర్యాదులను సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు . తద్వారా త్వరిత గతిన సమస్యలు పరిష్కారం అవుతాయాని వివరించారు .

# అధికారులకు సీపీఎస్ ఈయూ కాలమాని అందజేత

పాలేరు జనవరి30 ప్రజా జ్యోతి

టీఎస్ సీపీఎస్ ఈయూ ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో కూసుమంచి తహసిల్దార్ కరుణశ్రీ,ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి,సబ్ రిజిస్ట్రార్ ఎం.పద్మ,ఎంఈఓ రాయల వీరస్వామికి సీపీఎస్ యూనియన్ కాలమానిని జిల్లా బాధ్యులు గురువారం వారి కార్యాలయాల్లో అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చంద్రకంటి శశిధర్ మాట్లాడుతూ ఇటీవల కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన యూపీఎస్ విధానం అనేది సీపీఎస్ ఉద్యోగులకు ఉరిలాంటిదన్నారు.పాతపెన్షన్ విధానంలో ఉద్యోగి పదవీ విరమణ చేసిన అనంతరం ఉద్యోగి జీపీఎఫ్ లో దాచుకున్న డబ్బులు వందశాతం తిరిగి ఇచ్చేస్తారని,సీపీఎస్ విధానంలో అరవై శాతం ఇస్తారని,కానీ యూపీఎస్ విధానంలో మొత్తం సొమ్మును ప్రభుత్వమే తీసుకుంటూ మొండిచేయి చూపిస్తుందని ఆరోపించారు.దీనిలో భాగంగా కేంద్ర ఆర్థిక శాఖ జారీ చేసిన యూపీఎస్ గెజిట్ నోటిఫికేషన్ ను రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మండల అధికారులు మాట్లాడుతూ ఉద్యోగికి పెన్షన్ కల్పించడమనేది ప్రభుత్వాల బాధ్యత అని,ఉద్యోగికి పెన్షన్ అనేది డిమాండ్ గా మార్చడం





బాధాకరమన్నారు.సీపీఎస్ ఉద్యోగులకు పాతపెన్షన్ పునరుద్ధరణ చేయాలనే ఆకాంక్షను వారు వెలిబుచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎ.బంగారయ్య,మండల బాధ్యులు మదనాచారి,నాగేంద్రబాబు,సందీప్,జి.మధు తదితరులు పాల్గొన్నారు.

# కనిగిరి కొండలను సందర్శించిన డిఎఫ్ వో మంజుల, రేంజర్ ఉమా





తల్లాడ, జనవరి 30 (ప్రజా జ్యోతి న్యూస్):

తల్లాడ మండలంలోని కనిగిరి గుట్టలపై ఉన్న కొండలను జిల్లా అటవీ శాఖ అధికారి మంజుల, తల్లాడ రేంజర్ ఉమా పరిశీలించారు. ఈ సందర్భంగా గుట్టలను వారు క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వం ఆదేశాల మేరకు పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలనే ప్రతిపాదనలు రావడంతో వారు ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. టూరిజంలో భాగంగా సందర్శకులు పెరిగేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయనున్నట్లు వారు తెలిపారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో పర్యటకులు ఉండేందుకు ప్రభుత్వం నుండి తగు ఏర్పాట్లు చేస్తారని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట డిఆర్ఓలు, అటవీ శాఖ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నేడు వైరాలో మంత్రి పొంగులేటి పర్యటన

-స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి పలు కుటుంబాలకు పరామర్శ



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వైరా నియోజకవర్గంలో శుక్రవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 5 గంటల నుంచి స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి పర్యటన కొనసాగుతుందని తెలిపారు. వైరా పట్టణంలో ఇటీవల మృతిచెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంపటి రంగారావు కుటుంబాన్ని, వైరా మండలంలోని విప్పలమడకలో రిపోర్టర్ మేడా సంపత్ మాతృమూర్తి మేడా రాణి మరణించగా కుటుంబాన్ని పరామర్శిస్తారని పేర్కొన్నారు. అదేవిధంగా గరికపాడులో అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు తేళ్లూరి విజయరావును పరామర్శిస్తారని తెలిపారు. కావున స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# రెండు లక్షల ఎల్ఓసి ఇచ్చిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్



కారేపల్లి, జనవరి 30, ప్రజా జ్యోతి:

సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన పచ్చిపాల సైదులు కు 2 లక్షల రూపాయలు LOC అందజేసిన శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్. సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన పచ్చిపాల సైదులు కు ఆరోగ్య రీత్యా పలు సమస్యలతో బాధపడుతుంటే హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్ నందు చికిత్స పొందుతున్నారు. ఆయనకు వైద్యం చేయడానికి 2 లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది అని వైద్యులు తెలియజెసినారు. వారి కుటుంబ సభ్యులు శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ని కలిసి వారి బాధను వివారించినారు. వెంటనే స్పందించి గురువారం వారికి వైద్య ఖర్చులకు 2 లక్షల రూపాయలు %ూాజ% ని ఎమ్మెల్యే అందించినారు. ఎమ్మెల్యేకి వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపినారు.

## ఖమ్మం జిల్లా మాంట్ ఫోర్ట్ హై స్కూల్ డైమండ్ జూబ్లీ సెలబ్రేషన్






**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

మాంట్ ఫోర్ట్ హై స్కూల్ డైమండ్ జూబ్లీ సెలబ్రేషన్ నేడు జరగబోవు సందర్భంగా గురువారం మాంట్ ఫోర్ట్ స్కూల్ ఆవరణలో పెద్ద ఎత్తున పూర్వ విద్యార్థులు ఆటలతో ఆనందోత్సవా లతో బాల్యాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ ఆటల పోటీలను తమ గురువుగారైన రిటైర్డ్ ఇంగ్లీష్ టీచర్ (84 సంవత్సరములు) గారైన తలమల రాయప్ప లిప్రారంభించినారు ఘనంగా పూర్వ విద్యార్థుల సంఘ అధ్యక్షులు ఆర్ జె సి కృష్ణ శాలువతో సత్కరించినారు.రాయప్ప మాట్లాడుతూ ఈ స్కూలు గత 60 సంవత్సరాల్లో వేలాది మంది పేద ప్రజలకు విద్యాదానం చేసిందని నేడు చాలా ఉన్నత స్థాయిలో కలెక్టర్లు, సైంటిస్టులు, డాక్టర్లు, మేధావులను అందించిందని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వంజాకు లక్ష్మీనారాయణ రావు కోశాధికారి రమేష్ బాబు, హైదరాబాద్ నుండి వచ్చిన ఎన్ఐఎన్ సైంటిస్టు అ ర్లప్ప, బడే మురళి, పెద్ది హైగ్రీవ, మానుకొండ శివకుమార్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు. వాలీబాల్, డిస్క్ త్రో, షాట్ పుట్ గెలుపొందిన జట్టుకి బహుమతి ప్రధానం చేయబడును.

## ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో గాంధీ వర్థంతి



**కల్లూరు జనవరి 30(ప్రజా జ్యోతి):**

ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి చందర్రావు ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చలవాది నగేష్,టౌన్ అధ్యక్షులు అనుముల శ్రీనివాసరావు,ఆర్యవైశ్య కళ్యాణమండపం అధ్యక్షులు సంకా రాంబాబు,కోశాధికారి సముద్రాల పుల్లారావు,రాయల నాగేశ్వరరావు, మిట్టపల్లి రాఘవరావు,మిట్టపల్లి వెంకటేశ్వరరావు,దోసపాటి శ్రీనివాసరావు,సిద్దంశెట్టి మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు..వెయ్యి గొంతుల ప్రచార రథం







**-ఫిబ్రవరి 7న జరిగే ఎమ్మార్పీఎస్ మహాసభను జయప్రదం చేయాలని పిలుపు**

**-ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావు**

**-సంఘీభావం తెలిపిన వివిధ పార్టీలు,కుల సంఘాల నాయకులు**

**కల్లూరు జనవరి 30(ప్రజా జ్యోతి):**

ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే వేల గొంతులు..లక్ష డప్పులు ఎమ్మార్పీఎస్ మహాసభకు నియోజకవర్గం నుండి మాదిగ సోదరులు భారీగా తరలి జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఏపూరి వెంకటేశ్వర రావు పిలుపునిచ్చారు.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుతో మండల అధ్యక్షులు సంగెపు రామకృష్ణ ఆధ్వర్యంలో లక్ష డబ్బులు,వేయి గొంతులు అనే నినాదంతో ప్రచార కళారథాన్ని పట్టణ కేంద్రంలోని భారీ ర్యాలీ నిర్వహించారు.ప్రచార రథం పట్టణ కేంద్రంలోని పర్యటించి కళాబృందాలచే మాదిగ సోదరులను చైతన్య పరిచే విధంగా కళాత్మక ప్రదర్శనలు,దండోరా పాటలతో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ అమలకు లక్ష డప్పులు - వెయ్యి గుంతులు కార్యక్రమంతో హైదరాబాదులో మహాసభను నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలం నుండి ప్రతి ఒక్క మాదిగ సోదరుడు హైదరాబాద్ సభకు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. మంద కృష్ణ మాదిగ నాయకత్వాన్ని బలపరిచి ఎస్సీ వర్గీకరణ అమలకు పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు.ఈ కార్యక్రమానికి అఖిలపక్ష నాయకులు పాల్గొని వర్గీకరణకు మద్దతుగా సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు బొక్క వెంకటేశ్వర్లు,కొరకప్పు ప్రసాద్, నల్లగట్ల కోటేశ్వరరావు,సంఘీభావం తెలిపిన నాయకులు కట్టా అజయ్ బాబు,లక్కినేని రఘు,దుర్గాప్రసాద్,జాస్తి శ్రీనివాసరావు, మద్దినేని రాధాకృష్ణ,దశరథ నాయక్, ముస్లిం నాయకులు,మండల ఎమ్మార్పీఎస్ నాయకులు వెంగల పెంటయ్య,వెంకటేశ్వర్లు,మాజీ ఎంపీటీసీ ఖమ్మంపాటి పుల్లారావు,కొండూరి కిరణ్ కుమార్,నెంబర్ వెంకటి,వేణు,మాజీ సర్పంచులు గొల్లమందల ప్రసాద్, నందిగామ ప్రసాద్,వివిధ గ్రామాల నాయకులు,మాదిగ సోదరులు కుల సంఘాల నాయకులు పాల్గొని మద్దతు తెలియజేశారు.

# పద్మశ్రీ మందా కృష్ణమాదిగను కలిసిన నారపోగు వెంకట్

**తల్లాడ, జనవరి 30 (ప్రజా జ్యోతి న్యూస్):**

పద్మశ్రీ అవార్డు గ్రహీత, ప్రజా ఉద్యమ నాయకులు, దళిత బాంధవుడు మందా కృష్ణ మాదిగను కాంగ్రెస్ పార్టీ యువనేత, రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు నారపోగు వెంకట్ కలిశారు. గురువారం హైదరాబాదులోని క్యాంపు కార్యాలయంలో ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందించి శాలువాలు పూలమాలలతో సన్మానించి సత్కరించారు. వేల గొంతులు.. లక్ష డప్పుల బహిరంగ సభకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అనుకూలంగా ఉందని, వర్గీకరణ కోసం ఈ విషయాన్ని రాష్ట్ర మంత్రుల ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. పద్మశ్రీ అవార్డు రావడంతో ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇశ్నేపల్లి అశోక్ మాదిగ, జిల్లా నాయకులు దారెల్లి వెంకటేశ్వరరావు మాదిగ తదితరులు ఉన్నారు.

**హైదరాబాద్ దద్దరిల్లేలా సభ.. మందా కృష్ణ మాదిగ..**

ఫిబ్రవరి 7న తలపెట్టిన వేల గొంతులు.. లక్ష డప్పుల బహిరంగ సభ హైదరాబాద్ దద్దరిల్లేలా ఉండాలని మందకృష్ణ మాదిగ ఆయనను కలిసిన నాయకులతో సూచించారు. ప్రపంచం మొత్తం హైదరాబాద్ సభ వైపు చూసేలా జన సమీకరణ చేయాలన్నారు. వెనకబడిన వర్గాల కోసం





వర్గీకరణ ఆవశ్యకతను తెలియజేసేలా సిద్ధం చేయాలన్నారు. సోదరుడు నారపోగు వెంకట్ సభకు మద్దతు ప్రకటించడం పట్ల అభినందించారు.

# సీడీసీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డికి అభినందన వెల్లువ







- క్యాంప్ కార్యాలయంలో ఘనంగా సన్మానం
- మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన సూర్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు.

పాలేరు జనవరి 30 ప్రజా జ్యోతి

చెరుకు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా కూసుమంచి మండలం ఈశ్వరమాదారం తాజా మాజీ సర్పంచ్ యర్రబోలు సూర్యనారాయణ రెడ్డి ఎంపికైయ్యారు. ఈ సందర్భంగా గురువారం కూసుమంచి మండల కేంద్రంలోని పాలేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీడీసీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డిని క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఆయన్ను అభినందించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలతో సన్మానించి, స్వీట్లు పెట్టి అభినందించారు. సూర్యకు సీడీసీ చైర్మన్ గా ఎంపిక చేసినందుకు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండీ.హాఫీజుద్దిన్, యడవల్లి రాంరెడ్డి, పెండ్ర అంజయ్య, ఎండీ ఖలీమ్, కేశవరెడ్డి, మొక్క ఉపేందర్, కొండా శ్రీనివాస్ రావు, మునుగంటి రాములు, మీరా, సైదులు, అంజిరెడ్డి, బెజవాడ శ్రీకాంత్, చిన్నం సంగయ్య, అంతోటి వెంకన్న, మాలే రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వంశరాజ్ కుల సంఘం మహిళా ఉపాధ్యక్షురాలుగా కర్నాటి సరోజ



ఖమ్మం జనవరి30 ప్రజా జ్యోతి.

ఖమ్మం పట్టణంలో జరిగిన వంశరాజ్ సంక్షేమ కుల సంఘ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర అధ్యక్షులు ఇరిగిజ్జ మురలీకృష్ణ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిందం పాండు మరియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమ్మేళనా కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా వాస్తవ్యులు మాస్టర్ టైలర్ ప్రొ. కర్నాటి జానకి రామరావు వారి సతీమణిను తెలంగాణ రాష్ట్ర వంశరాజ్ కుల సంక్షేమ సంఘం మహిళా విభాగ ఉపాధ్యక్షురాలుగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందించారు .రాజకీయంగా జిల్లాలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంతరించుకున్న సరోజ సేవలను వంశరాజ్ సంఘం అభివృద్ధికి వినియోగించుకోవాలన్న నిర్ణయంతో ,ఆమెను ఎంపిక చేయటం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు మురలీకృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన కర్నాటి సరోజ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పల్లె లక్ష్మి సత్యం,మరియు రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి కర్నాటి కళ్యాణి కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ శ్రీ వినుకొండ వెంకటేశ్వరరావు,రాష్ట్ర కార్యదర్శి రామాంజనేయులు,యువజన సంఘ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, యువజన సంఘం వైస్ ప్రెసిడెంట్ కంచుగంట్ల లక్ష్మణ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోచయ్య, లోకేష్, జిల్లా కమిటీ సభ్యులు జంగం సత్యం (టీచర్) జంగం శ్రీనివాసరావు, జంగం నరసింహారావు, కర్నాటి నరేష్,తదితరులున్నారు.

# అసమర్థ పాలనకు ప్రజలే చరమగీతం పాడతారు బి.ఆర్.ఎస్.



-కాంగ్రెస్ పాలన పై గాంధీకి వినతి పత్రం బి ఆర్ ఎస్ నాయకులు.

సత్తుపల్లి జనవరి30 ప్రజా జ్యోతి.

అసత్య ప్రచారాలతో, సాధ్యం కానీ 420 హామీలతో అడ్డదారిలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ 420 రోజులు గడిచిన సందర్భంగా,సత్తుపల్లి పట్టణ,మండలం బి ఆర్ ఎస్ నాయకులు గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయనకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడుచుకొని,స్వరాష్ట్రాన్ని సాధించి, ఆయన ఆశయాలకు స్ఫూర్తిగా గత పదేళ్ల కేసీఆర్ పాలనలో సుబ్బండ వర్గాలతో, సంక్షేమమే ధ్యేయంగా, ఎన్నో విప్లవాత్మకమైన, పథకాల కోసం శ్రీకారం చుట్టి, తెలంగాణ రాష్ట్ర ముఖచిత్రాన్ని,తెలంగాణ ప్రజల చిత్రాలు సమూలంగా మార్చి,తెలంగాణ రాష్ట్రం దేశాల్లోనే అగ్రస్థానంలో నిలిపిన ఘనత కేసిఆర్ కు దక్కిందని అన్నారు. దేశానికి వెన్నుముక అయిన రైతుకు తెలంగాణ లో సీఎం రేవంత్ సర్కార్ వెన్నుపోట్లు పొడుస్తుందని,రైతు భరోసా కింద 15వేల రూపాయలు ఇస్తామని నమ్మబలికి, ఏడాది గడిచిన చివరకు 6000 రూపాయలు ఇస్తున్నారని,వానాకాలం పెట్టుబడి సాయం ఎగ్గొట్టి, రైతులకు మళ్ళీ అప్పుల పాలు చేశారని,ఎరువులు విత్తనాలు కోసం మళ్లీ క్యూ లైన్లు,కరెంటు కోతలు, రైతులకు 500 రూపాయల బోనస్ పేరిట బోగస్ మాటలు,ఇవన్నీ కపట కాంగ్రెస్ పాలనలో రైతన్నకు 420 రోజులలో ఎదురైన చేదు అనుభవాలు అని అన్నారు. రైతు రుణమాఫీ మోసం, మరోవైపు పెట్టుబడి భారం తట్టుకోలేక ఇప్పటికి 410 మంది పైగా రైతు మరణాలు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే జరిగినాయి అని అన్నారు. మహిళలకు 2500 రూపాయలు ఇస్తామన్నారు. కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం అందిస్తామని మోసం చేయడంలో ఆడబిడ్డలు రగిలిపోతున్నారని,వృద్ధులు, వితంతువుల పెన్షన్లు 4000 పెంచుతామని నమ్మబలికి అధికారంలోకి వచ్చారని,ఈ సంక్షేమ పథకాలు ఇప్పటివరకూ ఉలుకు, పలుకు లేదని సర్కార్ పై ప్రజల దుమ్మెత్తి పోస్తున్నారని,యువతకు 2 లక్షల ఉద్యోగాలు హామీని, జాబ్ క్యాలెండర్ వాగ్దానాన్ని మొత్తం ముఖ్యమంత్రి గంగలో కలిపేశారని,చివరకు బిఆర్ఎస్ ప్రభుత్వం నింపిన ఉద్యోగాలను తన జేబులో వేసుకొని నీచ రాజకీయాలకు తెరదీశారని, యువత భవిత అంధకారంలోకి నెట్టి క్షమించలేని పాపం చేశారని తెలియజేశారు. రాబోయే రోజుల్లో ఈ దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వ సర్కార్ కి ప్రజలే చరమగీతం పాడతారని, గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో,మాజీ జెడ్పిటిసి సభ్యులు కూసంపూడి రామారావు, అంకం రాజు,మండల ముఖ్య నాయకులు దొడ్డా శంకర్రావు, శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, మోదుగు పుల్లారావు, కాల్నేని వెంకటేశ్వరరావు, చాంద్ భాషా, అద్దంకి అనిల్, గండ్ర రఘు, మారుతి సూరిబాబు,మేకల నరసింహారావు, నరకుళ్ళ శ్రీనివాసరావు ,వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, మిద్దె శ్రీను, గాదే సురేష్ ,వెదుళ్ళ నాగు,దావూద్ , విజయ్, రాంబాబు, చేపల వెంకటేశ్వరరావు, చంటి, పురుషోత్తపురావు, రాము, మందపాటి సూర్య ప్రకాష్ రెడ్డి, నాగార్జున చారి, తదితరులున్నారు.

# హెరిటేజ్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే




సత్తుపల్లి జనవరి30 ప్రజా జ్యోతి.

పట్టణంలోని హీరో షోరూం ఎదురుగా ఉన్న హెరిటేజ్ షాపును సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన, క్వాలిటీ గల ఆహార పదార్థాలు అందజేసి మంచి పేరు తెచ్చుకోవాలని, ఒకరిపై ఆధారపడకుండా, ఇలా స్వచ్ఛందంగా నిలబడటానికి వ్యాపారం మంచి అవకాశం అని బోయినపల్లి సుబ్బారావును అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనందబాబు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, మట్టా చెన్నారావు, మానుకోట ప్రసాద్, రఫీ, కమల్ పాషా, యూనిస్, రామారావు, వంగరి రాకేష్, కిలారు వెంకటేశ్వరరావు, చల్లగుండ్ల కృష్ణయ్య, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,కొప్పుల నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.